# బూర్గుల పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన ఉన్నతాధికారులు

( వార్త కథనానికి స్పందన )

- వైద్యులు, సిబ్బందిని హెచ్చరించిన డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మీ
- వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్న అధికారులు



ఆసుపత్రి సిబ్బందిని హెచ్చరిస్తున్న డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మీ.

**షాద్‌నగర్, అక్టోంబర్ 9, (ప్రభాతవార్త) :** ప్రభుత్వాసుపత్రిలో నిరుపేదలకు మెరుగైన వైద్యాసేవలు అందించడమే మన బాధ్యత అని, ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాల్సిందేనని, అతిక్రమిస్తే తగిన ర్యలు తీసుకుంటామని షాద్‌నగర్ డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మీ బూర్గుల పీహెచ్‌సీ వైద్య బృందాన్ని హెచ్చరించారు. ఆదివారం వార్త దినపత్రిలో సమయ పాలన పాటించని బూర్గుల పీహెచ్‌సీ అనే వార్తకు స్పందించిన డీప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ జయలక్ష్మీ సోమవారం బూర్గుల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రోగులను ఆసుపత్రి వైద్య సేవలపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా శుక్రవారం విధులకు గైర్హాజరైన వైద్యులు రాఘవేందర్, ల్యాబ్‌టెక్నిషన్ వెంకటముని లను వివరణ తీసుకొని ఆసుపత్రి సమయాన్ని అందరు పాటించాల్సిందేనని వారిని హెచ్చరించారు. అదేవిధంగా మిగతా వైద్య సిబ్బందితో సహితం సమావేశం ఏర్పాటు చేసి రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మీ మాట్లాడుతూ... ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చి జీతాలు ఇస్తున్నది పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికే అని, అలాంటి విధులను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఇకపై ఎవరైనా విధులకు ఆలస్యంగా హాజరైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాఘవేందర్ ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటు ఆసుపత్రి ఉన్నతికై కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రధాన ంత్రి సురక్ష యోజన అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి అక్కడికి వచ్చిన ప్రతి గర్భవతిని పరీక్షలు నిర్వహించి, వారికి ఐరన్ పోలిక్ మాత్రుల తప్పకుండా ఇవ్వాలని డాక్టర్‌కు సూచించారు. పీహెచ్‌సీ సబ్‌సెంటర్ అయిన మధురాపూర్ గ్రామాన్ని సందర్శించి ఐఎంఐ కార్యక్రమాన్ని పరిశీలించారు. నెల సూదులు, గర్భవతులకు తప్పని సరిగా మందులు ఇవ్వాలన వారికి సూచించారు.

### నేడు మధురాపూర్ ప్రాథమిక పాఠశాలలో హెల్త్ క్యాంపు

ఆసుపత్రి సందర్శనలో భాగంగా సోమవారం బూర్గుల, మధురాపూర్ గ్రామాలను డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సందర్శించగా మధురాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని చిన్నారులు జ్వరాలు, జలుబుతో సతమతమవుతున్నారని ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ నాజర్ అలీ అధికారి దృష్టికి తీసుకురావడంతో నేడు పాఠశాలల్లో హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ జె.శ్రీనివాస్, డాక్టర్లు, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# కళ్లకు గంతలు కట్టుకొని మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండల కార్యలయం ముందు మధ్యాహ్నభోజన కార్మికులు కొనసాగిస్తున్న నిరవధికసమ్మెలో భాగంగా సోమవారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు మండల కార్యదర్శి ఎన్.సబిత పాల్గొని కార్మికులకు మద్దతుగా నిరసనలో పాల్గొని మాట్లాడారు. భోజన కార్మికులకు పెండింగ్‌బిల్లు తక్షణమే చెల్లించాలని, పెంచిన వేతనాలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికులు ప్రతిరోజు ఏదోఒక నిరసనతో సమ్మెను నిర్వహిస్తూ ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేస్తున్నారు. ఐద్వామండల ఉపాధ్యక్షురాలు సునీత, భోజన కార్మిక యూనియన్ మండల అధ్యక్షురాలు ఎం.పుష్ప, శ్రీను, ప్రేమలత, కళ్యాణి, లావణ్య, పద్మ, శివరాణి, అనసూర్య, జ్యోతి పాల్గొన్నారు.

# మోగిన ఎన్నికల నగారా



- -జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు
- -రాజకీయ పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్న వైనం
- -ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఖరారుపైనే అందరి దృష్టి..?
- -గులాబి పార్టీ అభ్యర్థుల ఖరారు ...ప్రచారంలోకి దిగిన వైనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 9, ప్రభాతవార్త**
కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ శాసనసభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించటంతో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఎన్నికల నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో నవంబరు 30వ తేదీన శాసనసభ ఎన్నికలు (పోలింగ్), డిసెంబరు 3వ తేదీన కౌంటింగ్ నిర్వాహణకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇక దీనికి సంబంధించి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలు మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల నిర్వాహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తుంది. ఇప్పటికే వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వాహణకు శిక్షణలు ఇవ్వటం, ఇస్తుండటం కొనసాగుతుంది. జిల్లా వ్యాప్తంగ ఎన్నికల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఇక వివిధ రాజకీయ పార్టీలు కూడ ఎమ్మెల్యే ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. ఎమ్మెల్యే స్థానాలకు పోటీ చేయటానికి ఆశావహులు తమ ప్రయత్నాలు చేపట్టారు. అయితే అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను (బిఆర్ఎస్) నియోజకవర్గాలకు ఇప్పటికే టికెట్లు ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఇక ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమ ఎమ్మెల్యే అభ్యర్థులను టికెట్స్ ఖరారు చేయాల్సి ఉంది. జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్, బిజెపి టికెట్స్ ఆశిస్తున్నవారు అధిష్టానం వద్ద తమ ప్రయత్నాలను చేపట్టటం జరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్‌కు ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్‌గిరికి మర్రి రాజశేఖర్‌రెడ్డి(బిఆర్ఎస్), ఉప్పల్‌కు బి.లక్ష్మారెడ్డి(బిఆర్ఎస్), కుత్బుల్లాపూర్‌కు ఎమ్మెల్యే వివేక్‌గౌడ్(బిఆర్ఎస్), కూకట్‌పల్లికి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు (బిఆర్ఎస్) టికెట్లు ఖరారు జరిగిన సంగతి తెలిసిందే. ఇక కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అందరి దృష్టి కూడ కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులుగా ఎవరు రంగంలో ఉంటారనేది చర్చనీయాంశంగ మారింది. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలోకి దిగారు. సోమవారం ఎన్నికల కోడ్ రావటంతో రాజకీయ పార్టీల్లో కదలికలు ఆరంభమైనాయి. త్వరలోనే కాంగ్రెస్, బిజెపి పార్టీలు కూడ తమ అభ్యర్థులకు టికెట్స్ ఖరారు చేస్తారనే ప్రచారం జరుగుతుంది. బిఆర్ఎస్ అభ్యర్థులను ఎదుర్కొనటానికి కాంగ్రెస్, బిజెపి పార్టీలు ధీటైన అభ్యర్థులను రంగంలోకి దింపటానికి కసరత్తులు చేపడుతున్నట్లు తెలుస్తుంది. ఆయా నియోజకవర్గాలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్న వారు కూడ పోటీకి దిగటానికి సన్నద్ధం అవుతున్నారు. వీరితో పాటు మరి కొన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడ పోటీకి సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తుంది. ఇక ఎన్నికల నగారా మోగటంతో జిల్లా వ్యాప్తంగ రాజకీయ వేడి పుంజుకోనుంది. పార్టీల సమీకరణలు కూడ జరిగే అవకాశాలు కూడ కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రతిపక్ష పార్టీలుగా ఉన్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆయా స్థానాలకు ఎవరికి టికెట్లు ఖరారు చేస్తుందన్న విషయంపై సర్వత్రా ఉత్కంఠత.. ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగ రాజకీయ వేడి ఆరంభమైందని చెప్పవచ్చు.




వివిధ రాజకీయ పార్టీల జెండాల దృశ్యం

# రానున్న కాలంలో మరో హైటెక్ సిటీగా తుక్కుగూడ మున్సిపాలిటీ

-విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న మంత్రి పి.సబితారెడ్డి.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 9 ప్రభాతవార్త :**
రానున్న కాలంలో మరో హైటెక్ సిటీగా తుక్కుగూడ మున్సిపాలిటీ కానుందని రాష్ట్ర విధ్యాశాఖ మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీలో రూ.8కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 10వ వార్డులో రూ.2కోట్ల నిధులతో చేపట్టే మోడ్రన్ ధోబి ఘాట్ నిర్మాణం, 10వ వార్డులో హెచ్‌ఎం డబ్ల్యూ ఆండ్ ఎస్‌బి రూ.2కోట్ల10లక్షల నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకును, 10వ వార్డులో రూ.40లక్షలతో లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు సిసి రోడ్డు నిర్మాణం పనులకు, 10వ వార్డులో రూ.50లక్షలతో నిర్మించే కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు, 5వ వార్డులో రూ.3కోట్ల నిధులతో క్రీడా ప్రాంగణం పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఆమె స్థానిక ప్రజాప్రతిదులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఫ్యాబ్ సిటీ, ఫార్మా సిటీ, ఫ్యాక్స్ కాన్‌ల రాకతో రానున్న కాలంలో తుక్కుగూడ ప్రాంతం ఊహించని విధంగా మారనుందన్నారు. ఎయిర్ పోర్టు వరకు నిర్మించనున్న మెట్రో రైలును ఇక్కడి వరకు పొడిగించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ 6600 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయటం ఎంతో గొప్ప విషయమన్నారు. తుక్కుగూడ గ్రామానికి ప్రతీకగా నిలిచే బురుజు అభివృద్ధికి 25లక్షలు కేటాయించి శంకుస్థాపన చేసినట్లు, అదేవిధంగా బతుకమ్మ ఘాట్ పనులకు శ్రీకారం చుట్టినట్లు రెండింటికి ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి శాయశక్తుల కృషిచేస్తానన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీలో ఇప్పటికి రూ.50కోట్ల తాగునీటికి నిధులు మంజూరు చేసినట్లు, పనులు సైతం కొనసాగుతున్నాయన్నారు. కేటిఆర్ కృషితో లైట్ల నిర్మాణానికి రూ.5కోట్ల 50లక్షలు మంజూరు అయ్యాయని ఆమె తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాగా ప్రభుత్వం ముందుకువెళ్తుందన్నారు. కుల, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయంల అందించినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలు ఇచ్చి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండుగ చేసుకున్నాం అన్నారు. రూ.200లు ఉన్న పెన్షన్‌ను రూ. 4వేలకు పెంచిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల అవసరాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా ఇప్పటికే రూ.25కోట్ల నిధులకు సంబందించి ఇటీవలే కేటిఆర్ శంకుస్థాపన చేశారని వెల్లడించారు. రావిర్యాల చెరువు వద్ద రూ.6కోట్ల50లక్షలతో బండ్ నిర్మాణంతో పాటు పెద్ద ఎత్తున్న సుందరీకరణ పనులు చేపట్టనున్నారని తెలిపారు. అధేవిదంగా లైటింగ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కృషితో, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటిఆర్ సహకారంతో మహేశ్వరం నియోకవర్గంలోని రెండు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ. 15కోట్లతో వివిధ కుం సంఘాల ఆత్మగౌరమ భవనాలు నిర్మిస్తున్నట్లు, గృహ లక్ష్మీ పథకం కింద అర్హులైన వారిరి రూ.3లక్షలు కట్టుకోవడానికి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జిల్లాలో ఎన్నికల కోడ్..



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

- -నవంబర్ 3నుండి 10వరకు నామినేషన్లు స్వీకరణ
- -జిల్లాలో 9.34 లక్షల ఓటర్లు ఉండగా..1133 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహిస్తాం
- -ప్రతి నియోజకవర్గానికి ఒక రిటర్నింగ్ అధికారి
- -జిల్లాలో 20 మండలాలు ఉండగా..18 నోడల్ ఆఫీసర్లు..
- -ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి
- -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**వికారాబాద్,అక్టోబర్ 09, ప్రభాతవార్త:**
త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఎన్నికల కోడ్ మంగళవారం నుంచి అమల్లోకి వస్తుందని, ఎన్నికలు సజావుగా జరిపించేందుకు అన్ని ఏర్పాట్లకు ముందస్తుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, ఇతర శాఖల అధికారులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈసారి ఎన్నికల కౌంటింగ్ వికారాబాద్ జిల్లా కేంద్రంలో కాకుండా, పరిగి ఏఎంసీ మైదానంలో నిర్వాహణకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. ూతనంగా 15 వేల మంది ఓటర్ గా నమోదు చేసుకున్నట్లుగా పేర్కొన్నారు. ఈసారి ఓటర్ గైట్ బుక్లెట్ ను అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆర్మీ సర్వీస్ అధికారుల కోసం ఈ.టి.టి.బి.ఎం.ఎస్ ద్వారా ఓటును వేసుకోవచ్చు అని వెల్లడించారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తుండగా 9.34 ఓటర్లు ఉన్నారని 1133 పోలింగ్ స్టేషన్లో ప్రజలు ఓటింగ్ చేస్తారని తెలిపారు. నవంబర్ 3 ండి పదవ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని 13న స్క్రూటీని15న ఉపసంహారణలు ఉంటాయని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలకు నలుగురు రిటర్నింగ్ అధికారులను నియమించామని, పరిగి నియోజకవర్గానికి ఆర్డిఓ విజయ కుమారి, వికారాబాద్ కు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, తాండూరుకు ఆర్.డి.ఓ ఎం.శ్రీనివాస్, కోడంగల్ కు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లను నియమించామని చెప్పారు. డిసెంబర్ 3వ తేదీన పరిగి ఏఎంసిలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులకు, 40శాతం దాటిన వికలత్వం కలిగిన వారికి హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజుల తర్వాత నుండి హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమావళిని పాటించాలని, నియమావళికి విరుద్ధంగా ఏదైనా డబ్బు పంపిణీ లాంటి కార్యక్రమాలు చేస్తే 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లాలో ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయగా, ప్రతి మండలానికి ఒక టీం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు గైడ్లెన్స్ తెలుసుకొని ముందుకు వెళితే అందరికీ బాగుంటుందని కోరారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో మద్యం డబ్బులు తరలించకుండా 13 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు, జిల్లా సరిహద్దులలో ఏడు చెక్ పోస్టులు చేశామని ఇతర రాష్ట్రాల గుండా ఎలాంటి మద్యం డబ్బులు తరలించకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. రూ.50వేల పైచిలుకు డబ్బు తరలిస్తే డాక్యుమెంట్స్ చూపించాలని, రూ.10 లక్షలు పట్టుబడితే డాక్యుమెంట్స్ తో వదిలిపెడతామని, అంతకుమించితే ఐటి,ఈడి పరిధిలోకి వెళుతుందని తెలిపారు. జిల్లాలో293 మంది రౌడీషీటర్స్ ఉన్నారని, వారినీ బైండ్ ఓవర్ చేస్తామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక డిఎస్పి ని ఇంచార్జ్ గా నియమించామని, అభ్యర్థులంతా సహకరించి సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు.

# సౌకర్యాలు లేని...సర్కార్ బడి

-ఎప్పుడూ కూలుతుందో తెలియని ఆయోమయం

-పట్టించుకోని పాలకులు...అధికారులు



ఈదులపల్లి పాఠశాల పైకప్పు సిమెంట్ పుచ్చులూడి ఇనుప ఊసలు అగుపిస్తున్న దృశ్యం

**నందిగామ అక్టోబర్ 9,ప్రభాతవార్త :**
పేరుగోప్ప....ఊరుదిబ్బలా మారింది.ఈదులపల్లి పరిస్థితి.ఎళ్లకాలం నాటి పురాతన తరగతులు వర్షం దాటికి ధ్వంసమై వర్షపునీరు చేరి స్లాబ్‌పై కప్పు పూర్తిగా నాణ్యత లోపించి సిమెంట్ పెచ్చులు ఉడి పడుతున్న పట్టించుకొని దిక్కే కరువైందని పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నందిగామ మండలం మారుమూల గ్రామీణ ప్రాంతమైన ఈదులపల్లి ప్రాథమికొన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థుల ఆ పాఠశాలలో చదవాలంటనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రావాల్సిన దుస్థితి దాపురించింది.మూత్రశాలలు,మరుగుదోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు.మధ్యాహ్న భోజనం వండే గది అధ్వాన స్థితికి చేరుకొంది.పైకప్పు సిమెంట్ పెచ్చులు ఉడి ఇనుప ఉచలు తెలిపోయాయి.వర్షపు నీటికి గోడలు నాని కూలడానికి సిద్ధమైన పాలకుల మాటుల నీతి మూటలుగానే మిగిలిపోయాయయని ఇక్కడి ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ఈదులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు వర్తింపజేసి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఈదులపల్లి పాఠశాలకు నూతన పాఠశాల భవనం నిర్మించి,అన్ని సౌకర్యాలను కల్పించాలని గ్రామస్థులు,విద్యార్థులు కొరుతున్నారు.



వర్షపు నీటితో తరగతి గోడల దుస్థితి



పాఠశాలలో మూత్రశాల మరుగుదోడ్ల,తలపులు విరిగిన దృశ్యం

# షాద్‌నగర్ నియోకవర్గంలో తనిఖీ కేంద్రాల ఏర్పాటు

- రాయికల్ టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టిన ఏసీపీ,సీఐ,ఎస్సైలు
- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ... రూ.50 వేలకు మించితే డబ్బు స్వాధీనం



టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 9, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు కావడంతో షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గంలోని రాయికల్, చౌదరిగూడ, కద్తాల్ మార్గాలలో ప్రత్యేక తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం రాయికల్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని ఆయన సందర్శించి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ప్రతి తనిఖీ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే వదలడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా రూ.50 వేలకు మించి నగదును తీసుకెళ్లొద్దని, అంతకు మించిన నగదు దొరికితే వెంటనే స్వాధీనం చేసుకుంటామని ఆయన మిడియాకు వివరించారు. డిసెంబర్ 5వ తేది వరకు ఈ తనిఖీలు కొనసాగుతాయని అన్నారు. ముఖ్యంగా మద్యం, డబ్బు తరలింపులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రతాప్‌లింగం, ఎస్సై దేవకి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# పకడ్బందీగా ఎమ్మెల్యే ఎన్నికల నిర్వాహణకు చర్యలు

- -వచ్చిన ఎన్నికల కోడ్‌ను అమలు చేయాలి
- -అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి
- -మేడ్చల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అమోయ్‌కుమార్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని క్యాంపు ఆఫీస్‌లో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ జిల్లా స్థాయి అధికారులతో ఎన్నికల కోడ్ రావటంతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ,పలువురు జిల్లా అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 9, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగ శాసనసభ (ఎమ్మెల్యేల) ఎన్నికలు పకడ్బంధీగ నిర్వహించటానికి సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగ విధులు నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎన్నికల కోడ్) పక్కాగా అమలు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అమోయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని కలెక్టర్ తన క్యాంపు ఆఫీస్‌లో జిల్లా స్థాయి అధికారులతో ఎన్నికల సందర్భంగ సమావేశంను నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎన్నికల కోడ్) అమలులోకి రావటంతో జిల్లా స్థాయి అధికారులతో సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ప్రశాంతంగ శాసనసభ ఎన్నికలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. సోమవారం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సిఇసి ప్రకటించటం జరిగిందని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం అధికారులు వ్యవరించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండ జాగ్రత్తగ వ్యవరించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఎన్నికలు ముగిసే వరకు అధికారులు బాధ్యతాయుతంగ పనిచేయాలని ఆయన ఆదేశించారు. సమస్యాత్మక, అతిసమస్యాత్మక ప్రాంతాలను గుర్తించటానికి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అవసరమైన ఏర్పాట్లను ఇప్పటి నుంచే చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఎన్నికల నోడల్ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎల్లపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన

**-ఉప్పరిపల్లిలో ప్రభుత్వ నిధులు కోటి రూపాయలతో శ్రీకారం**
**-సిఎం కెసిఆర్ సూచనలతో ప్రభుత్వ భూమి కేటాయింపు**



ఉప్పరిపల్లి గ్రామంలో రాష్ట్ర ఎల్లపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,జడ్పీటిసి,కౌన్సిలర్ తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఎల్లపు సంఘం ఆత్మగౌరవ భవనం నిర్మాణంకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లిలో ఎల్లపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణంకు మంత్రి పాల్గొని భూమి పూజ చేశారు. సిఎం కెసిఆర్ సూచనలతో ఉప్పరిపల్లిలో ప్రభుత్వ భూమి కేటాయించి ప్రభుత్వ నిధులు కోటి రూపాయలు మంజూరు చేయటంతో ఆ సంఘం ఆత్మగౌవరవ భవన్ నిర్మాణ పనులకు మంత్రి మల్లారెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఎల్లపు సంఘం సంక్షేమ భవనాన్ని అద్భుతంగ నిర్మించాలని, చరిత్రలో వారి ఆత్మగౌరవాన్ని పెంచేలా ఉండాలని అన్నారు. రాష్ట్రంలోని ఎల్లపు సంఘం ఆస్థిత్వం,ఆత్మగౌరవాన్ని పెంచటానికి తాను పూర్తిగ సహకరిస్తానన్నారు. సిఎం కెసిఆర్ గొప్ప మనస్సుతో సంల్పంతోనే ఎకరం ప్రభుత్వ భూమిని కేటాయించటంతో పాటు 1కోటి రూపాయలు కూడ ప్రభుత్వ నిధులు మంజూరు చేయటం చారిత్రాత్మకమని అన్నారు. అదే విధంగ దాతల నుంచికూడ విరాళాలు సేకరించి భవనాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాక ముందు ఏ ప్రభుత్వం కూడ సంఘాలకు ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ నిధులు ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో అర్హత గల సంఘాలకు ప్రభుత్వ భూములను కేటాయించటం, నిధులను కూడ కేటాయించటం విశేషమని అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి క్రీడల మైదానాలను, డంపింగ్ యార్డులను, 24గంటల విద్యుత్ సరఫరాను చేస్తున్నట్లు తెలిపారు. దేశ స్థాయిలోనే గ్రామాలను ఆదర్శంగ తీర్చిదిద్దుతున్న ఘనత సిఎం కెసిఆర్‌దని అన్నారు. ఆ తరువాత సిఎం కెసిఆర్ చిత్రపటానికి ఎల్లపు సంఘం నాయకులు ఉత్సాహంతో పాలాభిషేకం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కౌన్సిలర్ పి.పాండు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్‌రావు, గౌరవాధ్యక్షులు భీమ్‌సేన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ సత్యనారాయణ, కోశాధికారి శ్రీనివాస్‌రావు, ఆర్గనైజర్ శరత్‌రావు, సంఘానికి చెందిన పలువురు నాయకులు, బిఆర్ఎస్ నాయకులు లాలయ్య, అప్జల్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించాలని ఆందోళన



.లక్ష్మాపూర్ గ్రామ నాయకులు, పలువురు యువకులు శిలాఫలకం వద్ద నిరసనలు తెలుపుతున్న దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 9, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండలంలో శామీర్‌పేట రైతు సేవాసహకార సంఘం ప్రత్యేక భవన నిర్మాణంకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేయగ దీనిలో ప్రోటోకాల్ పాటించలేదని లక్ష్మాపూర్ గ్రామ పలువురు నాయకులు, యువకులు నిరసనలు తెలియజేశారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ నాయకులు, పలు యువజన సంఘాల సభ్యులు, గ్రామస్థులు నిరసనలు తెలియజేశారు. రైతు సేవా సహకార సంఘం భవన నిర్మాణం చేసిన స్థలం లక్ష్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోకి వస్తుందని, అయితే ఆ శిలాఫలకంలో లక్ష్మాపూర్ గ్రామం పేరు లేకపోవటం బాధాకరమని వారు పేర్కొన్నారు. పక్క గ్రామంగ ఉన్న మూడుచింతలపల్లి గ్రామ సర్పంచు పేరు శిలాఫలకంపై రాయటం ఏమిటని వారు ప్రశ్నించారు. వెంటనే శిలాఫలకం తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అయితే లక్ష్మాపూర్ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, ఎంపిటిసి సభ్యులు నాగరాజులు స్పందించి బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వటంతో దీంతో గ్రామస్థులు ఓ కొలిక్కి వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు జోగు కృష్ణయ్య



డాక్టరేట్ అందుకుంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు జోగు కృష్ణయ్య

**యాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

యాచారం మండల పరిధిలోని నానక్‌నగర్ గ్రామ నివాసి, మేడిపల్లి నక్కర్త ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు భాషోపాధ్యాయులు జోగు కృష్ణయ్య సామాజిక కవిత్వంలో, ఉత్తమ భోధనలో విశేష కృషి చేస్తున్నందుకు గాను ఢిల్లీ వెబ్బిక్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, యూనివర్సిటీ ప్రొఫెసర్స్ చేతుల మీదుగా జోగు కృష్ణయ్యకు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. డాక్టరేట్ పొందినందుకు కృష్ణయ్య ఆనందం వ్యక్తం చేయగా ఉపాధ్యాయులు, భాషాభిమానులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, సుప్రీం కోర్టు అడ్వకేట్ నేరెళ్ల మల్యాద్రి, సినీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపిపి, జడ్పీటీసి, తహసీల్దార్

**యాచారం, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

యాచారం మండల కేంద్రంలోని నూతనంగా వివాహాలు చేసుకున్న 64 జంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా సోమవారం ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యల చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి ప్రొసిడింగ్ అందజేత



ప్రొసిడింగ్ కాపీని అందిస్తున్న బీఆర్ఎస్ యువ నాయకులు

**కొడంగల్,అక్టోబర్ 9ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామంలో ముస్లీం స్మశానవాటిక ప్రహరిగోడ నిర్మాణానికి ప్రొసిడింగ్ కాపీని ఆదివారం రాత్రి స్దానిక మసీదులో మైనార్టీ నాయకులకు అందించినట్లు బీఆర్ఎస్ యువనాయకుడు టి.సాయిలు తెలిపారు.గత మూడు నెలల క్రితం మైనార్టీ నాయకులు ప్రహరి నిర్మాణానికి నిధులు అందించాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా రూ.5లక్షలు మంజూరీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా మైనార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాయప్ప,రాములు, వెంకట్,మొగులప్ప, భీమయ్య,మైనార్టీ నాయకులు మక్బూల్,అంజద్,షబ్బీర్,అల్తాఫ్,రహిమత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



పోలీసు ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

**కొడంగల్,అక్టోబర్ 9ప్రభాతవార్త**

పోలీసు ఉద్యోగం సాధించిన యువకుడిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది సన్మానించారు.కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థి కైఫ్ 2018 పదవ తరగతి విద్యను అభ్యసించాడు.ఈ క్రమంలో ఇటీవలే జరిగిన సివిల్ పోలీసు కానిస్టేబుల్ పోస్టుకు ఎంపికైయ్యాడు.దీంతో సోమవారం పాఠశాల ఫౌండర్ వెంకటయ్య,ప్రిన్సిపాల్ డివి.నరేష్‌రాజ్,వైస్ ప్రిన్సిపాల్ సంతోషలతో పాటు ఉపాధ్యాయ బృంధం విద్యార్ది కైఫ్‌ను పూలమాలు,శాలువాలతో సత్కరించి అభనిందించారు.

## విద్యార్థులు నైపుణ్యతను పెంపొందించుకోవాలి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో సోమవారం ఎంబిఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంబిఏలో అకాడమిక్ ఎక్సలెన్స్‌గా నిలిచిన విద్యార్థులకు కళాశాల డైరక్టర్ డాక్టర్ సివి. క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థులకు వ్యాపార నిర్వహణ, మేనేజ్‌మెంట్, సాంకేతిక నైపుణ్యతను పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ టి.రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ఎన్ఈపి 2020 భాగంగా స్కిల్ ఓరియెంటెడ్ విద్యను అభ్యసించాలని సూచించారు. వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపాఫీస్ ముట్టడికి యత్నం..ఎస్ఎఫ్ఐ నేతల అరెస్ట్



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మేడ్చల్ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రాథోడ్ సంతోష్ విమర్శించారు. విద్యారంగ సమస్యలు తీర్చాలనే డిమాండ్‌తో సోమవారం ఘట్‌కేసర్‌లోని మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు ఎస్ఎఫ్ఐ నాయకులు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ముట్టడికి రాగా ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లు సిబ్బందితో ఇక్కడికి చేరుకొని క్యాంపాఫీస్ వైపుకు వెళ్లకుండా బారికేడ్లు అడ్డంగా ఏర్పాటు చేశారు. దీంతో వారు బారికేడ్ల వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ధర్నా విరమించాలని పోలీసులు చెప్పినా ససేమిరా అనడంతో ఎస్ఎఫ్ఐ నాయకులను బలవంతంగా అరెస్ట్ చేసి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్, సహాయ కార్యదర్శి అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్, రవి, అనిల్, మనీష్, శివ, నిఖిల్, రాకేశ్, భూపతిలను పోలీసులు అరెస్ట్ చేసి తర్వాత విడుదల చేశారు. ఈస ందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వం అరెస్టులతో పోరాటాలను ఆపలేదన్నారు. మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించాలని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న 5,177 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియ ంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని, హాస్టల్‌లో పెంచిన మెస్‌చార్జీలను వెంటనే అమలు చేయాలన్నారు. అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలు, కెజిబివి, సంక్షేమ వసతిగృహాలకు సొంత భనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్‌లో 'మీడియా సెంటర్' ప్రారంభం



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను డిఆర్ఓ హరిప్రియతో ప్రారంభం చేయించిన జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 9, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. సోమవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జీ-36లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేకంగ మీడియా సెంటర్‌ను ప్రారంభించినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. అయితే జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) హరిప్రియ చేత జిల్లా మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ప్రారంభింపజేశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ప్రారంభించటం జరిగిందన్నారు. సోమవారం ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో కలెక్టరేట్‌లో ప్రత్యేకంగ మీడియా సెంటర్‌ను ప్రారంభించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాత్రికేయులకు ఇబ్బందులు తలెత్తకుండ ఎప్పటికపుడు తగు సమాచారం తెలుసుకోవటానికి అందుబాటులో ఉండేలా మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ మీడియా సెంటర్‌ను అన్ని సమాచారాలు తెలుసుకునేందుకు వీలుగా అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో పాటు నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నతల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు అన్నట్టు ప్రభుత్వ పనితీరు : ఎంపిపి



కాచవాని సింగారంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్నా భోజనవసతిని పరిశీలిస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

కన్నతల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు అన్నట్టు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వసతి తీరు ఉందని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలోని ప్రభుత్వ పాఠశాలను ఎంపీపీ సోమవారం సందర్శించారు. మధ్యాహ్న భోజన వసతి సక్రమంగా నిర్వర్తించని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ పెడుతామని మభ్యపెడుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసే ఆయాలకు వెయ్యి రూపాయలు సక్రమంగా ఇవ్వడం చేతగాని గ్రభుత్వం విద్యార్థులకు అల్పాహారం అంటూ మరోసారి ప్రజలను మోసగిస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా పెట్టకపోవడంతో ఇంటినుండే విద్యార్థులు అన్నం తెచ్చుకుంటున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయి ఉండి పట్టించుకోకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులకు సరియైన వేతనాలు లేక పస్తులు ఉంటున్నారని అన్నారు. పాఠశాలను సందర్శించిన వారిలో వైస్‌ఎంపీపీ కర్రె జంగమ్మ, వార్డు సభ్యురాలు మట్ట లలిత తదితరులున్నారు.

## చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు



కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ రాములు

**కొడంగల్,అక్టోబర్ 9ప్రభాతవార్త**

మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఇటీవలే జరిగిన చోరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.కేసుకు సంభందించి సోమవారం స్దానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాములు తెలిపిన వివరాల మేరకు..రావులపల్లి గ్రామానికి చెందిన కుర్వ లక్ష్మమ్మ ఈనెల 5న గ్రామ శివారులోని రైస్‌మిల్లు దగ్గర మేకలు మేపుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు అమెతో మాట్లాడుతు భయభ్రాంతులకు గురి చేసి ఎవరు లేని సమయం చూసి అమె దగ్గర ఉన్న అర్ద తులం బంగారు పుస్తెలు,అర్ద తులం బంగారు చెవి కమ్మలు,25 తులాల వెండి కాళ్ళ పట్టీలు,వెండి కాళ్ళ కడియాలు దొంగిలించుకొని పరారైన వారిని పట్టుకోవడం జరిగిందన్నారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.ఈక్రమంలో సోమవారం వేకువజామున రావులపల్లి చెక్‌పోస్టు దగ్గర ఎస్సై గోపాల్,హెడ్ కానిస్టెబుల్ శివరాములుగౌడ్,పోలీసు సిబ్బంది క్రిష్ణ,నరేందర్‌రెడ్డిలు వాహనాల తనిఖీ నిర్వహిస్తూన్న సమయంలో హైద్రాబాద్‌లోని మల్లాపూర్‌కు చెందిన సంపంగి చిన్న,హైద్రాబాద్‌లోని రాజేంద్రనగర్ హనుమాన్‌నగర్‌కు చెందిన వర్ష శ్రీనులను పట్టుకొని విచారించగా నేరం అంగీకరించడం జరిగిందన్నారు.దొంగిలించిన అన్నీ వస్తువులను నిందితుల నుంచి స్వాదీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**ఆయా గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ**

**చేర్యాల,అక్టోబర్ 9, ప్రభాతవార్త :** చేర్యాల మండలం వీరన్నపేట, రాంపురం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ చేశారు. ఎంజిఎన్ఆర్ఈజిఏ నిధు లతో వీరన్నపేట గ్రామంలో రూ.10లక్షలు, రాంపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.12లక్షల వ్యాయంతో ఈ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. కార్యక్రమాల్లో వీరన్నపేట గ్రామ సర్పంచ్ కొండపాక బిక్షపతి, గ్రామ ఎంపిటిసి శివశంకర్, రాంపురం గ్రామ సర్పంచ్ తివారి దినేష్, ఉపసర్పంచ్ నర్సిరెడ్డి ఆయా గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు అక్షరాస్యత, ఆడపిల్లల హక్కులపై అవగాహన కార్యక్రమం

**కొల్చారం, అక్టోబర్9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని గ్రామ పంచాఇయతీ, చావిడి ఆవరణలో సోమవారం కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ పార్ట్‌నర్ ఎన్‌జీవో కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ మాట్లాడుతూ సంస్థ ఉద్దేశాలు పరిచయం చేస్తూ నిరక్షరాస్యత లేని దేశంగా గుర్తింపు రావాలంటే గ్రామస్థాయి నుండి ప్రతి మహిళ పిల్లల చదువుల పట్ల శ్రద్ధ చూపిస్తూ ఇతర కుటుంబాలకు చదువుల వల్ల ఉపయోగాలు తెలియజేయాలన్నారు. మన గ్రామాల్లో బడికి దూరం అయిన పిల్లలను గుర్తించి పాఠశాల్లో చేర్పిస్తే నిరక్షరాస్యత లేని దేశం అవుతుంది కావున ప్రతి వ్యక్తి బాధ్యత తీసుకొని గ్రామాన్ని వంద శాతం అక్షరాస్యతగా తీర్చిదిద్దుకోవాలని చెప్పారు. అ లాగే ఆడపిల్లల రక్షణ కోసం ప్రభుత్వం, ఇతర స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నప్పటికీ మనం మన కుటుంబంలో పిల్లలను సెల్‌ఫోన్‌కు దూరం ఉంచుతూ సెల్‌ఫోన్ వాట్సాప్ డీపీలు, ఇన్‌స్టాగ్రామ్‌లో డీపీలు, స్టేటస్‌లు ఇతర సెల్‌ఫోన్ యాప్‌లలో ఆడపిల్లల ఫోటోలు పెట్టకుండా చూడాలన్నారు. దీనితో కొంత వరకు మనలో మన కుటుంబంలో మార్పు తెచ్చుకున్న వాళ్లం అవుతామన్నారు. సమాజానికి ఆడపిల్లలు ముఖ్యం అని, ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లల హక్కులను కాపాడండి అంటూ, చిన్న వయ స్సులో పెళ్లిళ్ల చేయొద్దు అంటూ మహిళలతో ఉయ్యాల పాటల ద్వారా మహిళలతో బతుమ్మ ఆడించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు శాంత, సీఏ సంతోషి, సావిత్రి, దుర్గమ్మ, కవిత, లక్ష్మీ, రాణి, సౌమ్య, భారతమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ చేయాలని ఆమరణ నిరాహార దీక్ష

**అల్లాదుర్గం, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ప్రజల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని 45 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభు త్వం స్పందించడం లేదని పాలకులు స్పందించేదాకా ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు జేఏసీ నాయకులు కంచరి బ్రహ్మం తెలిపారు. సోమవారం నుండి ఆయన దీక్ష ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాదుర్గం సబ్ డివిజన్‌లో ఇప్పటివరకు ఏర్పాటు చేయని ఎస్‌టివో వెంటనే ప్రారంభించాలని, పేద విద్యార్థుల కోసం మంజూరైన గురుకుల పాఠశాల ఈ ప్రాంతంలో వెంటనే ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి వంద పడకల ఆసుపత్రిగా చేయాలని, కోరారు. ఈ ప్రాంతం అన్ని రంగాలలో వెను కబాటుకు గురైందని పాలకులు ప్రాంతాన్ని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 45 రోజులుగా దీక్షలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం అన్యాయమని, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం తాను ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినట్లు ప్రజల కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమని, ఇప్పటికైనా పాలకులు అల్లాదుర్గం మంజూరైన కార్యాలయాలు ఏర్పాటు చేస్తూ వెంటనే అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కాల రాములు, సంగ య్యా, మూస కరిముల్లా, లక్ష్మణ్, మంజునాయక్, సంగమేశ్వర్, తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజం మార్పు సాధ్యం



సురంగల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సహాయంగా రెండు కంప్యూటర్లు, ఫ్యాన్ విరాళంగా అందించిన బిజెపి మండల కార్యదర్శి గుమ్మాల సీతారాంరెడ్డి

**మొయినాబాద్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**

విద్యతోనే సమాజంలో మార్పు, సమసమాజ నిర్మాణం, రాబోయే దేశ భవిష్యత్తు నిర్ణయం జరుగుతుందని బిజెపి మండల కార్యదర్శి గుమ్మాల సీతారాంరెడ్డి అన్నారు. మండలంలోని సురంగల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సహాయంగా ఆయన రెండు కంప్యూటర్లు, కంప్యూటర్ రూమ్‌లోకి కావాల్సిన పరికరాలు, ఒక ఫ్యాన్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సీతారాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి కావాల్సిన అవసరాలను గుర్తించి సహాయం చేశానని తెలిపారు. పేద విద్యార్థులు కంప్యూటర్ పరికరాలతో వారికి కావాల్సిన విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని, వారు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. మరింత మంది ముందుకు వచ్చి ఈ విధంగా సహాయం చేయడం ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ విద్యతో పాటు మిగిలిన సౌకర్యాలు కల్పించిన వాళ్లమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సురంగల్ గ్రామ సర్పంచ్ జావోజి యాదమ్మ, వార్డు సభ్యులు గుమ్మాల విక్రంరెడ్డి, ఎండి షఫీ, పాఠశాల ప్రిన్సిపాల్ జహీర్, గ్రామ యువకులు శేఖర్ చారి, పోతుల ప్రభు, యాలల గౌతంరెడ్డి, బేగరి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ట్రస్టుబోర్డు పాలకమండలితో ప్రమాణస్వీకారం చేయిస్తున్న దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్, ఈఓ భాగ్యలక్ష్మి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుల ప్రమాణస్వీకారం సోమవారం జరిగింది. దేవస్థానం ధర్మకర్తల మండలికి ఏడుగురు సభ్యులను దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు నియమించగా బాధ్యతలు అప్పగించారు. దేవస్థానంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్, ఈఓ ఎల్.భాగ్యలక్ష్మిలు ట్రస్టుబోర్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్‌గా ఉదారి వేణుగోపాల్, సభ్యులుగా కందుల నవీన్, నిరుడి శంకర్, నిరుడి లింగం, అంకన్నగారి రామకృష్ణ రెడ్డి, గుర్రం కళావతిలు ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నిరుడి గీత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దేశం బాల్‌రాజ్‌గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ నిరుడి అశోక్, మాజీ ఉపసర్పంచ్ దొంతు బాల్‌రాజ్, సహకార సంఘం మాజీ డైరక్టర్ నిరుడి మహంకాళీ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో సిసిరోడ్డు పనులు చేయాలి: చైర్‌పర్సన్



అంబేద్కర్‌నగర్‌లో సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని యాదవ్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత, ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 12వ వార్డులోని అంబేద్కర్‌నగర్‌లో సోమవారం ఆమె స్థానిక కౌన్సిలర్ మేకల పద్మారావుతో కలిసి సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. రూ.10 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డును చూసి నాణ్యతతో పూర్తి చేయాలని ఆమె కాంట్రాక్టర్‌కు సూచించారు. నీటిక్యూరింగ్ సరిగా చేయడంతోనే రోడ్డు ధృడంగా ఉంటుందన్నారు. అనంతరం 11 వ వార్డులో జరుగుతున్న బిటి రోడ్డు పనులను ఆమె స్థానిక కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్‌తో కలిసి పరిశీలించారు.

## ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్‌ల అభివృద్ధికి ముఖ్య మంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతా ప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రమైన జగదేవ్‌పూర్‌లో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన స్థానిక నాయకులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ముదిరాజ్‌ల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని, ప్రతి గ్రామంలో మత్స్యకారుల సొసైటీలు ఏర్పాటుచేసి ముదిరాజ్‌లకు సభ్యత్వం కల్పించి ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తున్నారని అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్,పాల్గొన్నారు.

